# పండక్కి అల్లుడు ఇంటికి వస్తున్నాడంటే హడావుడి. అమ్మాయి పెళ్ళయినాక వచ్చిన తొలి పండగ.

## అందులోనూ దీపావళి పండగ. పండగనాడు పిండివంటలన్నీ సుష్ఠుగా వండుకు తినడం.

పిల్లలు అడిగినవన్నీ టపాసులు కొని పెట్టడం మావారికి చాలా సరదా. తిండి తినడానికీ, అనువైన బట్టలు కట్టుకోడానికీ తడుముకోవలసివచ్చిన ఈ రోజుల్లో ఇన్నేసి టపాసులు కాల్చేయడం. ఒకే రోజున అన్ని వంటకాలు చేసుకోడం — నాకూ, మా పెద్దమ్మాయి కమలకూ యిష్టం వుండదు కానీ ఏం చేస్తాం- ఇంటికి పెద్ద మావారు. ఆయన చెప్పినట్టు వినడం నా ధర్మం- అంతేకాదు ప్రతి విషయానికి వాదన పెట్టుకుని ఓడిపోవడం తెలివి తక్కువా, పరువుతక్కువా అని నేనర్థం చేసుకున్నాను.

బావగారొస్తున్నారని మా మగపిల్లలిద్దరూ గంతులు వేస్తున్నారు. మా రెండో అమ్మాయి శ్యామల అక్కమీద జోకులు విసురుతూంది. మావారు అల్లుడికోసం గది సర్దించారు- కానీ - ఈ పెద్దమ్మాయి కమల మాత్రం సంతోషంగా కనపడలేదు అతని రాకకోసం నిరీక్షిస్తున్నట్లూ అనిపించలేదు- దాని కళ్ళల్లో ఓ విధమైన భయం- దిగులు లీలామాత్రంగా కనపడుతూనే వున్నాయి

"ఏమే- ఎందుకలావున్నావు?" అంటే-

"ఏమీ లేదమ్మా పని ఎక్కువగా వుంది తలనొప్పి" అన్నది అంతే

"పోనీ సెలవుపెట్టు వారంరోజులు...." అన్నాను.

"కాలేజీలో పని జాస్తిగా వుంది. సెలవు పెట్టడానికి కుదరదమ్మా" అన్నది.

పని ఎక్కువైతే బాధపడే పిల్లకాదు మా కమల పని అంటే దానికి లెక్కలేదు.

నేను కనిపెడుతూనే వున్నాను. అసలు పెళ్ళి అయిన దగ్గరనుంచీ దాని కళ్ళల్లో కాంతి తగ్గింది.

"లడ్డుండలు కడుతున్నావా లేదా?" అంటూ వంట ఇంట్లోకి వచ్చేరు మావారు-

"కడుతున్నాను-" అన్నాను-

"ఇంకేం చేస్తున్నావు?"

చెప్పాను.

వెళ్ళిపోయేరు.

సాయంత్రం అల్లుడు వచ్చేడు. క్రొత్తగా పెళ్ళి చేసుకున్న జంట అతని రాకకోసం మనస్సంతా కళ్ళు చేసుకుని ఎదురు చూడాలి. మధురోహలలో మైమరిచి పోవాలే-కమల దిగులుగా నిర్లిప్తంగా అతనికి మంచినీళ్ళు తీసుకువెళ్ళింది.

నేను చెబుతూనే వున్నాను- అమ్మాయికీ పెళ్ళి యిష్టంలేదని. ఆయనవిన్నారా? తక్కువ కట్నంలో వచ్చిన మంచి సంబంధం అంటూ దాన్ని బలవంతం చేసేరు. నాచేత చేయించేరు. పెళ్ళి కావడంతోనే పిల్లలో చెలాకీతనం పూర్తిగా పోయింది.

తలంటు పోసుకుని కొత్తచీర కట్టుకుని మంచి ముత్యంలా ముచ్చటగా వున్న అమ్మాయి కళ్ళల్లో దిగులు నేను చూడలేకపోతున్నాను. అవును నేనేం చెయ్యగలను?

భోజనాలయ్యేయి. గదిలో అగరువత్తులు వెలిగించేను. మొగలిపూల వాసన గదంతా పరుచుకుంది. పిల్ల తలలో జాజిపూలు తురిమాను- నేను జాజిపూలు తురుముతూంటే అది కళ్ళు తుడుచుకుంది.

"ఏమిటమ్మా ఇది!"

"అమ్మా-ఇవ్వాళ నేను శ్యామల దగ్గర పడుకుంటాను. ఒంట్లో బాగలేదు." అని నా గుండెలో తల దాచుకుని బావురుమంది.

"పోనీలే అమ్మా. దానికి ఏడవడం ఎందుకు అల్లాగే" అన్నాను.

"అమ్మాయికి వొంట్లో బాగాలేదు-" అని అల్లుడికి విన్నవించుకున్నాను- నా వంక ఓ కోర చూపు విసిరి, సిగరెట్ ముట్టించుకున్నాడు అతను- అల్లుడు అందగాడే - మెడ, చెవులూ కప్పేసే జుత్తు - చెంపపట్టీలు- బెల్‌బాటం పేంటులు - రంగురంగు చొక్కాలు- మంచి కళ్ళు- ముక్కూ చాయన చాయ-

ఇంకా ఉద్యోగం రాలేదన్నమాటేగానీ అమ్మాయితో సమంగా బి. ఏ. చదివేడు.

మరి ఏమిటి లోపం !

మరునాడు సాయంత్రం అంతా సినీమాకి వెళ్ళేరు. అల్లుడికి సినీమా వెర్రి. అతనుండేది పల్లెటూర్లో. ఇక్కడికొచ్చినప్పుడల్లా సినీమాలు చూడనిదే వెళ్ళడు. కుర్రవాడు చూస్తే చూశాడు- పోనీ

భోజనాలయ్యాక మళ్ళీ ఊదొత్తులు వెలిగించేను. పిల్ల తలలో సన్నజాజులు తురిమేను, ఈసారీ కళ్ళుతుడుచుకుంది కానీ, ఏమీ అనలేదు.

మావి నాలుగు గదులు. అల్లుడికిచ్చిన గదికి ప్రత్యేకం సందులోకి చువ్వల తలుపుంది. అంతేకాదు ఆ గదిలోనుంచి నేను పడుకునే గదిలోకి తలుపుంది. నేనా తలుపు ప్రక్కనే మంచం వేసుకున్నాను.

నాకు ఒక్కొక్కరోజు పడుకోగానే నిద్ర వస్తుంది. పగలంతా పని చేసీ చేసీ అలసిపోయి వుంటాను, ఒళ్ళు నెప్పులు. నడుంనెప్పి, శోషవచ్చినదానిలా వొళ్ళెరక్కుండా నిద్రపోతాను కానీ ఒక్కొక్కరోజు రెండవ ఆట సినీమా జనం వెడుతున్న చప్పుళ్ళు వినపడేటప్పటికి కూడా నిద్రరాదు. ఏవేవో జ్ఞాపకం వస్తూంటాయి.

నా పక్కన నా రెండో కూతురు నిద్రపోతోంది. మా వారు వరండాలో పడుకుని బ్రహ్మాండంగా గురక పెడుతున్నారు.

మా మామగారి హయాంలో కొన్న గోడ గడియారం టిక్కు టిక్కు మంటూ వెక్కిరిస్తున్నట్లుంది. ఆయన గురకకీ, గడియారం చప్పుడికీ పొంతన కుదరక, రెండూ కలిసి దుష్టసమాసంలా వున్నాయి. నేను నా వివాహపు తొలి దినాల్లో సంబరాన్ని తలుచుకుంటున్నాను. కొన్ని కొన్ని సంఘటనలు తలుచుకుంటే జీవితం ఎలా వుండకూడదో ఇప్పుడు నాకర్థం అవుతూ వుంటుంది-

అల్లా కళ్ళు తెరుచుకుని పడుకున్న నేను గదిలో నుంచి విన వచ్చిన పెనుకేకకి ఉలిక్కిపడి లేచి కూర్చుని, మరుక్షణమే గది తలుపు బాదాను. ఎవరూ తియ్యలేదు. మావార్ని లేపుకొచ్చి యిద్దరం తలుపు గట్టిగా కొట్టేం. తరువాత ఆయన సందు


మౌన సూర్యకాంతి
— పి. సత్యవతి
Bali

లోకి వెళ్ళగానే చువ్వల తలుపుతీసి వుంచి. గదిలో అయినకే కాల్చిపడేసిన సిగరెట్ పీకలున్నాయి. మంచంమీద అస్తవ్యస్తంగా పడివుంది అమ్మాయి. ఎంత కుదపినా లేవదు.

"డాక్టర్ని పిలవండీ దానికి స్పృహ తప్పింది." ఏడుస్తున్నాను నేను.

"ఏమైంది? ఏమైంది" అని కంగారు పడుతూనే మాకు అవతల వీధిలో వున్న లేడీ డాక్టర్ దగరకు పరిగెత్తి ఆవిడ్ని బ్రతిమిలాడి భంగపడి ఎలాగైతేనేం తీసుకొచ్చేను.

"రేప్ కేస్‌లా వుంది!" అని ముక్కు చిట్లించింది లేడీ డాక్టర్ సుధారాణి.

"మెడదగ్గర నరాలు ఉబ్బాయి చూశేరా? గొంతు పిసకబోయిన ప్రయత్నం మైగాడ్ భయంతో స్పృహ తప్పిపోయిందండీ! ఎవరైవుంటారు? ఐ థింక్ షి ఈజ్ మేరీడ్!" సుధారాణి కమలకి ఇంజక్షన్ చేస్తూ సన్నగా అన్నది.

ఆవిడ వెళ్ళిపోయిన గంటకి - సరిగ్గా పన్నెండయిన రకి మా అల్లుడు రిక్షా దిగి తాపీగా ఇంట్లోకి వచ్చేడు.

అతన్ని చూడగానే నాకు వొళ్ళు మండిపోయింది. నేను తల ఎత్తేలోపునే మా వారు నన్ను ఊరుకోమని వారించేరు.

"ఏమైంది ఇందాక బాగానేవుందే. తనకి వొంట్లో బాగాలేదంటే నేను సెకండ్ షోకి వెళ్ళిపోయేను" అని కంగారు ప్రదర్శించేడు. అతని పేరు రవికుమార్.

మావారు ఎంతో నిబ్బరంగా జరిగిందంతా అతనికి వివరించేరు.

"అయ్యో ఎంతపని జరిగింది. ఇంకా నయం. గొంతు పిసికితే ఏమై వుండును. తలుపు వేసుకోమని చెప్పే వెళ్ళేను. నిద్రలో కూర్చిపోయి వుంటుంది"

నేనూ, మావారూ ముఖాలు చూసుకుని వూరుకున్నాం.

కమల కళ్ళు తెరిచి మాట్లాడానికి. లేచి కూర్చోడానికి మూడు రోజులు పట్టింది.

స్పృహలేని స్థితిలోనే ఏడవడం- కేకలు వెయ్యడం కాళ్ళూ. చేతులూ కొట్టుకోడం చేస్తోంది. ఏదో మాట్లాడ్డానికి ప్రయత్నం చేస్తోంది.

"ఫరవాలేదు. రేపు లేచి కూర్చుంటుంది" అని డాక్టర్ అన్నాక ఆ సాయంత్రం మా అల్లుడు రవికుమార్ నా దగ్గరకు వచ్చి నిలబడి. "నేను వెళ్ళి నాన్నగార్ని తీసుకొస్తాను - జరిగిన విషయం తెలిస్తే ఆయన కమలని చూడకుండా వుండలేరు. మళ్ళీ రేపు ఇద్దరం వస్తాం-" అన్నాడు నేను తలూపేను.


"మీ అమ్మాయికి స్పృహ వచ్చాక కూడా ఈ విషయం ప్రస్తావించవద్దు. ఏమీ జరగనట్టే ప్రవర్తించండి. ఆమె చాలా హిస్టీరికల్‌గావుంది." అని మరీ మరీ చెప్పింది సుధారాణి

కమల నీరసంగా కళ్ళు తెరిచి "ఆయనెక్కడ?" అని అడిగింది.

"లేడమ్మా - వెళ్ళిపోయేడు" అన్నాను నేను.

"మంచిదమ్మా. వెళ్ళిపొమ్మను- ఇంకెప్పుడూ రావద్దను" అని మళ్ళీ కళ్ళు మూసుకుంది.

నా అనుమానం నిజం అయింది. కమల గొంతు పిసికినవాడు దొంగ కాడు. ఆ దొంగ మా అల్లుడే. వాళ్ళిద్దరిమధ్య ఏదో ఘర్షణ జరిగి వుంటుంది.




వరండాలో కూర్చుని గడ్డం చేసుకుంటున్న మా వారిదగ్గరకు వెళ్ళి "నేను చెబితే మీరు నమ్మరు చూశారా! అమ్మాయి ఏమయిందో! ఈ పెళ్ళిచేసి దాని గొంతు కోశారు." అన్నాను.

"అసలు ముందునుంచీ నీ ఏడుపే కొట్టింది. పెళ్ళి వద్దని అది చెబుతుంటే— దాని మనస్సు మళ్ళించడానికి ప్రయత్నించకుండా, దాని తరపున తాళంవేసేవు. పోనీ కాపురానికిపంపుదాం అంటే విన్నావు కావు. నీకు బాధ్యత తెలీదు. ఇంటి సంగతులన్నీ నేనే పట్టించుకోవాలి. నా ఖర్మ చివరికి సంసారంరచ్చకెక్కే స్థితికివచ్చింది"

ఆయన మాటలు వింటూవుంటే నాకు వాంతి వచ్చినట్లైంది. నేను కమలకి వంత పాడినట్లయితే అసలు ఈ పెళ్ళి జరిగేదే కాదు. ఆయన మాటలువిని ఆయన ఆజ్ఞకి బద్ధురాలినై - నేను కమలని ఈ సంబంధం చేసుకోమని నచ్చజెప్పి వొప్పించేను. దానికి జరిగిన ఈ పరాభవానికి సగం బాధ్యత నాది కూడా వుంది. అవును. నేనేం చెయ్యగలను? నేను చదువుకోలేదు. ఉద్యోగం చేయడంలేదు. పుట్టింటి తరపున ఆస్తి తెచ్చుకోలేదు, మధ్యతరగతి కుటుంబంలో పుట్టి- అలాంటి కుటుంబంలోనే మెట్టి. మధ్యతరగతి ఊహలలో బ్రతుకుతున్న మధ్య తరగతి ఇల్లాల్ని- పమిటెలు వేసుకోడం మొదలెట్టిన కొన్ని నెలల్లోనే నిక్షేపం అయిన సంబంధం అంటూ పెళ్ళి చేసేడు మా నాన్న - అతను బావున్నాడా లేడా? మంచివాడా? కాడా? అతని తల్లి తండ్రులు ఎలాంటివాళ్ళు అని నేను కానీ, మా అమ్మ కానీ అడగలేదు. అడగాలనీ తెలీదు-

బ్యాండు మేళం. పెట్రోమాక్సులైట్లు. మల్లెపూల జడలు. సెంట్లు, పన్నీరు. పట్టుచీరెలు, కొత్తనగలు. పెళ్ళి సంబరంగానే వుంది. మొగుడుగారు ఫరవాలేదు. అంతకన్నా ఇంకేం తెలుసునునాకు. పదహారేళ్లు రాగానే సుమతీ శతకంలోవీ, కుమారీ శతకంలోవీ పద్యాల తాత్పర్యం అంతా నాకు నూరిపోసి." భర్తే నీకు దైవం. అతనేమన్నా వోర్పు వహించు. మాట తూలకు. అన్నింటికీ సర్దుకుపో!" అని హితవు చెప్పి కాపురానికి పంపింది మా అమ్మ.

ఉమ్మడి కుటుంబం అత్తగారు, మామగారు, ఆడబడుచులు, మరదులు అందరి మధ్యా పదహారేళ్ళనుంచీ యిరవై ఆరేళ్ళ వరకూ తలుపుచాటున మాత్రమే నిలబడి. పెరట్లో చాపమీద మాత్రమే కూర్చుని. రాత్రి తలుపులు గడియలుపడ్డ తరువాత?

భర్త గారితో ఒకటో, రెండో మాటలు మాట్లాడి, ఆయన కనుసన్నలలో నడిచి, ఆయన బంధువులందర్నీ మెప్పించి, నలుగురు పిల్లల్ని కన్నాను. మా వూరి ప్రెసిడెంటు గారమ్మాయి-నాతో కాలవలో ఈతలు కొట్టిన అమ్మాయి- నాకు ఆఖరి పిల్లవాడు పుట్టినప్పుడు పెళ్ళి చేసుకుంది. ఎంచక్కగా వాలు జడ వేసుకుని ఇంకా పదహారేళ్ళ పడుచుపిల్లలా వుంటుంది- నాకు ఇరవై ఆరేళ్ళకే జుత్తు మూడు వంతులు వూడిపోయింది. పొత్తి కడుపు కొంచెం పెరిగింది. కళ్ళ క్రింద చర్మం నల్లబడింది- అరచేతుల్లో నల్లటి గీతలొచ్చేయి- అప్పుడు మా కుటుంబంలో మార్పులొచ్చేయి. నా పెళ్ళప్పుడు మా వారి తండ్రికున్న పదెకరాల పొలమూ అయిపోయింది, ఎలా అయిపోయిందని అడక్కండి.

పెళ్ళిళ్ళు, పురుళ్ళు, బాలసారెలు, అన్నప్రాశనలు, శ్రీమంతాలు, అక్షరాభ్యాసాలు, లక్ష వత్తుల నోములు, పేరంటాలు, వేడుకలు ఎన్ని వుంటాయి సంసారం అంటే.

అప్పుడు మావారికి యిక్కడికి బదిలీ అయి, ఓ చిన్న ప్రమోషనొచ్చేక, ఆయనకి కొంత స్వేచ్ఛ, కొంత లోకజ్ఞానం వచ్చాయి కాబోలు. "ఇంక పిల్లలు చాల్లే" అన్నారు. మావారు చాలా పొదుపుగా వుంటారు, ఆయనకే అలవాట్లూ లేవు. కాకపోతే ఇంటి పెత్తనం అంతా ఆయనదే నేను కొనుక్కునే చీరెల దగ్గర్నుంచీ నేను చేసే పూజ వరకూ ఆయన చెప్పినట్లే జరగాలి. నేను అందుకు అలవాటు పడిపోయేను- స్వంతకాపురంలో కూడా నేను భయపడుతూనే వుండేదాన్ని వెనకనుంచీ నేను చేసే ప్రతిపనినీ ఎవరో గమనిస్తున్నట్టు "ఇలా చేస్తున్నావేం!" అని సంజాయిషీ అడుగుతున్నట్లు అనిపించేది కమలవి చక్రాల్లాంటి కళ్ళు - తెల్ల జాజుపండు రంగు, చక్కని ముక్కు. దాన్ని చూపినప్పుడల్లా నాకు మా ఎదురింటి పీడరుగారమ్మాయిలా జుత్తు రిబ్బనుతో కట్టి మంచి డ్రెస్సువేసి కాన్వెంటు స్కూలుకి పంపాలని వుండేది-

"అందర్నీ కాన్వెంటుకి పంపితే మనం అడుక్కు తినాల్సిందే. దీనికెలాగూ పది వేలో, ఇరవై వేలో పోసి మొగుణ్ని తేవాలి. మనమేం జమీందార్లమా! మామూలుస్కూల్లో చదివితే చాల్లే- పదో క్లాసు ప్యాసు కాగానే గంతకుతగ్గ బొంతనిచూసి ముడిపెట్టేద్దాం" అన్నారు మావారు.

మా అత్తవారింటినుంచీ వచ్చి, ఇక్కడ వేరు కాపురం పెట్టేక నా ఆలోచనల్లో మార్పు వస్తోందని నేను గమనించేను. ఇరుగుపొరుగులతో మాట్లాడ్డానికి, ఏవైనా పుస్తకాలు చదువుకోడానికి, పని లేనప్పుడు మంచంమీద పడుకోడానికి పగలు కూడా మా వారితో మాట్లాడ్డానికి ఇల్లా కొన్ని కొన్ని సౌకర్యాలు అమిరాయి యిప్పుడు. కమలని డాక్టర్ చదివించాలని కలలు కన్నాను. కమల పదోక్లాసు వరకూ మామూలు స్కూల్లో చదివింది. కానీ అది చాలా ఎక్కువ మార్కులతో స్కూల్ కంతకీ ఫస్టు వచ్చింది.


కాలేజీలో చేరతానని తండ్రితో మారాం చేసి, నెగ్గి, ఆడపిల్లల కాలేజీలో ఆర్ట్సు గ్రూప్‌లో చేరింది. పదిహేనేళ్ళ పిల్లకి అప్పుడే పెళ్ళి ఏమిటని నేను అంటున్నప్పటికీ- మా వారు కమలకి సంబంధాలు చూస్తూనే వున్నారు. కట్నం ఎక్కువని కొన్ని, పిల్లవాడు బాగాలేడని కొన్ని అలా అయిదేళ్ళు గిర్రున తిరిగిపోయి. కమల బి.ఏ. దానితోపాటు టైపూ షార్టుహ్యాండూ ప్యాసయిపోయి తను చదువుకున్న కాలేజీలోనే టైపిస్టు ఉద్యోగం సంపాదించుకుంది.

తమ్ముళ్ళకి చదువులో సాయంచేస్తూ, ఇంట్లో పనిలో పాలు పంచుకుంటూ - నాలుగు రాళ్ళు కూడా సంపాయిస్తున్న నా కూతుర్ని చూసి నేనెంతో గర్వపడ్డాను. వయస్సు తెచ్చిన వన్నెతో, చదువు ప్రసాదించిన వర్చస్సుతో - తెలివితో మెరిసిపోయే కళ్ళతో మందార మొగ్గలా వున్న కూతుర్ని చూసి ఏ తల్లి గర్వపడదు?

కమల పెళ్ళి మా వారికి పెద్ద సమస్య అయింది. కట్నాలరేటు విపరీతంగా పెరిగిపోయేయి. స్థిమితమైన వుద్యోగమూ, కనుముక్కుతీరూ కలిగి, కమలకన ఎక్కువ చదువుకున్నవాళ్ళు అడిగే అంకె మేము భరించలేక పోతున్నాం. చివరికి ఈ సంబంధం వచ్చింది.

మాకు దూరపు బంధువొకాయన పదే పదే మా ఇంటికి వచ్చి ఈ సంబంధాన్ని వరించి వర్ణించి మావార్ని ఊదరగొట్టేశాడు. ఏమిటయ్యా ఈ సంబంధం గొప్పతనం అంటే- పిల్లలులేని, ఆస్తిగల ఓ అరవై ఏళ్ళ పంతులుగారనబడే ముసలాయన ఓ కుర్రవాణ్ణి చక్కనివాణ్ణి దత్తు చేసుకున్నాడు. ఆ కుర్రవాడు ఇటీవల డిగ్రీ సంపాదించి ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తున్నాడు. వాళ్ళకి ఎక్కువ కట్నం అక్కర్లేదు. ముసలాయన భార్యకి నగలున్నాయి. ఆవిడ పోయేక అవన్నీ ఇనప్పెట్టెలో దాచాడు. ఆ నగలే బోలెడు





విలువ చేస్తాయి. అవన్నీ అమ్మాయికి పెడతాడు. ఇంట్లో ముగ్గురే వుంటారు. పనివాళ్ళుంటారు. అమ్మాయి సుఖపడుతుంది. పల్లెటూళ్ళో డాబా ఇల్లూ, పదెకరాల మాగాణి పొలంఅంటేమాటలా? నీ జన్మలో అలాంటి సంబంధం తేలేవు!" అని మావారి చెవిలోనే ఇల్లు కట్టుకుని కూర్చున్నాడు.

"ఉద్యోగం లేకపోతే ఎలా నాన్నా. ఆస్తి లేకపోతే పోనీ. ఉద్యోగంవున్న వాడ్నితప్ప చేసుకోను." అని ఖచ్చితంగా చెప్పింది కమల.

"నీకేం తెలుసమ్మా- నువ్వు పసిపిల్లవి అంత ఆస్తిగల సంబంధం నేనీ జన్మకు తేలేను" అన్నారు మావారు.

ఆస్తి అంతా ముసలాయనది అంటున్నావుగా. ఆయన మాచేత సేవలు చేయించుకుని చచ్చిపోయేటప్పుడు ఇస్తాడు. అందాకా, ఆయన నౌకర్లలా బ్రతకాలి-" అంది కమల.

"పిచ్చి ఊహలు పెట్టుకోకమ్మా- ఎవరింట్లో వారు నౌకర్లలా అవుతారు. అయితే అమ్మ ఇంత చాకిరీ చేస్తూంది. ఆవిడ మనకి నౌకరా?" అన్నారు మావారు తెలివిగా—

"పిల్ల కెలాగైనా నచ్చజెప్పక ఆముదం మొహం పెట్టుకు చూస్తావేం-" అని నన్ను కోప్పడ్డారు ఆయన.

"కుర్రవాడు బాగానే వున్నాడు. ఫ్యాషన్‌గా వున్నాడు. అత్తగారి బంగారం యాభైకాసులు, పొలం, ఇల్లూ అన్నీ బాగానే వున్నాయి. కాని స్వతంత్రం ఒక్కటే తక్కువ! పల్లెటూరు వెడితే నాకు ఉద్యోగం వుండదు. ఇంత చదువుకుని వాళ్ళకి సేవలు చేస్తూ వుండాలి" అంది కమల.

"చదువుకున్న వాళ్ళంతా వుద్యోగాలు చెయ్యాలని వుందా ఏం? ఏదో కాలక్షేపానిక చదివేవు. నువ్వు ఎన్నాళ్ళు వుద్యోగం చేసి అంత డబ్బు సంపాయించగలవు? అసలునీకు పదోక్లాసు కాగానే పెళ్ళి చేసేస్తే సరిపోయేది. చదివించడం పొరపాటయింది" అన్నారు మావారు.

"అతనుమాత్రం అక్కడ వుంటాడా? రేపో, మాపో ఉద్యోగం రాదూ? వచ్చేవరకూ వుంటే సరిపోతుంది. మీరిద్దరూ బస్తీలో కాపురం పెట్టవచ్చు." అని కమలకి సర్ది చెప్పాను. మధు మూర్తిగారు మా వారి చెవిలో ఇల్లు కట్టుకుంటే, నేను కమల చెవిలో కాపురం పెట్టేను. చివరికి వొప్పుకోక తప్పిందికాదు.

వేసవి సెలవుల్లో పెళ్ళి అయిపోయింది అమ్మాయి మామగారు మంచివాడల్లేనే వున్నాడు.... పెళ్ళి కాగానే కమలని తీసుకుని అల్లుడు వెళ్ళిపోయాడు.

మొదట్లో గొడవచేసినా పెళ్ళిలో సంతోషంగానే వుంది కమల. వెళ్ళేటప్పుడు హుషారుగా వెళ్ళింది. పదిరోజులు తిరగకుండానే తిరిగొచ్చింది- పుట్టింటి మీద గాలి మళ్ళింది కాబోలు పిచ్చిపిల్లకి అనుకున్నాను. అల్లుడూ, అమ్మాయీ ఇద్దరూ వచ్చేరు. అల్లుడు పది రోజులున్నాడు.

మా అల్లుడికి మొహమాటం లేదు. రోజుకి అరడజనుసార్లు కాఫీ కోసం కబురు చేసేవాడు మధ్యాహ్నం తప్పనిసరిగా టిఫిన్ అడిగి చేయించుకునేవాడు. సాయంత్రం సినిమా సరేసరి.

రోజుకి రెండు మూడు జతల బట్టలు విడిచి కుప్పలు పెట్టేవాడు. గదినిండా కాల్చేసిన సిగరెట్లు విసిరేవాడు. మా రెండో అమ్మాయి శ్యామలతో చాలా చవకబారు హాస్యం మాట్లాడేవాడు. రెండు రోజులు సహించిన శ్యామల తరువాత అతనికేసి వెళ్ళడం మానుకుంది.

మగవాళ్ళంతేలే — ఎంతైనా మగవాడు— వయస్సు కుర్రవాళ్ళంతేమరి వంటి సంజాయిషీ లెన్ని చెప్పుకున్నా అల్లుడి ప్రవర్తన నాకు అసంతృప్తిగానే వుండేది మనస్సులో పుట్టిన ఏ ఆలోచననీ వెంటనే బహిర్గతం చేసే అలవాటు నాకు లేదు. అన్నింటికీ సందేహించడం ఏదిమాట్లాడ్డానికీ భయపడ్డం ప్రతిదానికీ సరిపెట్టుకోడం నా ఇరవై ఏళ్ళ దాంపత్య జీవితం నాకు అలవాటు చేసిన గుణాలు.

అంతేకాదు రాత్రి కడిగిన ముత్యంలా విరిసిన పారిజాతంలా - మంచుకు తడిసిన మల్లెమొగ్గలా గదిలోకి వెళ్ళిన కమల తెలవారేసరికి - ఉబ్బిన కళ్ళతో - దోక్కుపోయిన మొహంతో సాక్షాత్కరించేది. ఎవరూ చూడకుండా బాత్‌రూంలో దూరి మొహం కడుక్కుని పౌడరుతో పాటు నవ్వు పులుముకుని కాఫీ అందించడానికి వచ్చేది. ఓ నాడు హృదయం నాకన్న ముందు నిద్రలేచి చిట్టిరక్తం కారుతూన్న క్రింద పెదవిపైన పంచదార అద్దుతూ కనిపించింది.

"ఇదేమిటే!" అన్న ప్రశ్నకి. "చీకట్లో తలుపు తగిలి బోర్లా పడ్డానమ్మా!" అని చెప్పింది.

పది రోజుల తరువాత ప్రయాణం కట్టిన అల్లుడితో తను వెళ్ళనని మొరాయించింది కమల. అలవాటు ప్రకారం తండ్రీ, కూతురూ ఘర్షణపడ్డారు. అతను కోపంగా వెళ్ళిపోయాడు. రవికుమార్ వెళ్ళిపోయిన మరునాడు కాలేజీకి వెళ్ళి ప్రిన్సిపాల్‌గారిని బ్రతిమిలాడి మళ్ళీ ఉద్యోగంలో చేరింది కమల.

అప్పుడు ముసలాయన (ముసలాయనేం కాదు దిట్టంగా వున్నాడు. కళ్ళూ, పళ్ళూ బాగానే పనిచేస్తున్నాడు.) వచ్చి కమలని తీసుకెడతానని పట్టుబట్టేడు. వెళ్ళరమ్మని ఆయనా, వెళ్ళనని కమలా వాదనలు.

అప్పుడు పరాయి మొగవాడు ఇంట్లో కూర్చునివుండగా - నేను వెళ్ళి నా జీవితంలో మొదటిసారి గొంతువిప్పి - వారం రోజుల్లో అమ్మాయికి సర్ది చెప్పి మేం తీసుకొస్తాంలెండి అన్నయ్యగారూ ఏదో చిన్న పిల్ల-" అన్నాను నేను.

"నేను వుండగా - నీ పెత్తనం ఏమిటన్నట్లు మావారు నాకేసి ఉరిమి ఉరిమి

చూ.డు- అలా చూసినప్పుడు గిరుక్కున వెనక్కి తిరిగి పడం నాకు అలవాటు. కానీ అప్పుడుమాత్రం నేను అక్కడే నిలబడ్డాను.

"పెళ్ళి చేసినాక మా అమ్మాయి కానీ మీ అమ్మాయికాదు. ఎవర్నడిగి వుద్యోగంలో చేర్పించారు. ఇంకా కూతురి సంపాదన తినాలనివుంటే చెప్పండి. 'ఓలి' అని ఓ పదివేలు పారేస్తాను" అని విరుసుగా వెళ్ళిపోయేడు ముసలాయన.

"ఎంత అహంకారమో ముసలివాడికి!" అంది కమల.

"ముష్టి బి. ఏ చదివి మిడిసిపడుతున్నావే నువ్వు- ఆయనకి ఆస్తి వుంటే అహంకారం వుండదూ. నీ మూలంగా ఆయనచేత ఎంత అవమానం పొందాల్సి వచ్చిందో చూడు.పదివేలు పారేస్తానంటున్నాడు." అని కూతురిమీద యుద్ధం ప్రకటించారు మావారు.

"నువ్వు ఎన్నైనా చెప్పు నాన్నా నేను మాత్రం చచ్చినా అక్కడికి వెళ్ళను." అని మొండికేసింది కమల.

"ఊర్కే గొడవ చెయ్యకండి - దాన్ని ఆలోచించుకోనీండి - తొందరపడతారెందుకు నెమ్మదిగా సర్దిచెప్పుకోవడదూ!" అని ఆయన్ని సముదాయించబోయేను నేను.

"అసలు నీ మూలంగానే అది మేకులా తయారైంది - దాన్ని చదివించినందుకు దానితోపాటు నువ్వూ చెడిపోయేవు- అల్లా మొండితనం చేస్తే నాన్నగారికి కోపం వస్తుందని దానికి చెప్పలేవూ ?" అని నామీద విరుచుకుపడ్డారు. బెదిరింపులు, బతిమిలాటలు. కన్నీళ్ళు. సముదాయింపులమధ్య ఇంతకాలం గడిచింది.

దీపావళి వచ్చింది.

"దీపావళి పండక్కి అబ్బాయిని పంపుతున్నాను. నాలుగు రోజులుంచుకుని ఇద్దర్నీ పంపండి ఎంతకాలం వుంచుకుంటారు?" అని ఉత్తరం వ్రాసేడు ముసలాయన.

పండగ ఘనంగా జరిపి, అల్లుణ్ణి సత్కరించి అమ్మాయిని పంపాలని ఆయన ఆరాటం. ఆడపిల్లలు నెత్తిమీద బరువులు. వాళ్ళు సంపాయించి పెడుతున్నా బరువులే. వాళ్ళు వాళ్ళ అత్తవారిళ్ళకి వెళ్ళిపోయి అక్కడ కష్ట పడుతూన్నా. నష్ట పడుతూన్నా నోరెత్తకుండా పడివుంటేనే పుట్టింటికి కీర్తి తేగలరు అని మాఅమ్మ. నాన్నా. అత్తగారు. మామగారు భావించినట్టే మావారుకూడా భావిస్తారు. సంప్రదాయానికి విరుద్ధంగా ఏ పని చెయ్యడానికైనా ఆయన చాలా బాధపడతారు. భయపడతారు. అసలు కమలకి ఇంత చదువు చెప్పించినందుకు, ఇంతకాలం పెళ్ళి చెయ్యకుండా ఆగినందుకు ఆయన బాధపడుతున్నారు. కమలకి- రవికుమార్‌కి బట్టలు తెచ్చేరు. కమల బట్టలు పెట్టుకోడానికి మంచి సూట్‌కేసుకొన్నారు దాన్ని పంపివేసే ఏర్పాట్లన్నీ చేసేరు ఆయన.

దాని కళ్ళల్లో దాగిన ఆవేదన - దాని మనస్సులో దాచుకుంటూన్న బాధ- తెలుసుకోవాల్సిన అవసరమూ, బాధ్యతా మర్చిపోయిన ఈ తండ్రిని ఏమనాలి అనుకున్నాను నేను.

"ఇదుగో చూడు కమలతో నువ్వేం మాట్లాడకు. నేనన్నీ చక్కదిద్దుతాను. తెలివి తక్కువగా కాపురాలు చెడగొట్టుకునేది మనమే. ఇంటిగుట్టు రచ్చకీడ్చక నోరుమూసుకుని వుండు"అన్నారు మావారు.

ఆయన మాటలకి నాకు అసహ్యం వేసింది.

మొగుడు అనేవాడు మాట్లాడే మాటలకి కూడా అసహ్యం వేయడం జరుగుతుందనీ, అతని మాటలు కూడా నచ్చక పోవడం వుంటుందనీ ఇంతవరకూ నాకు తెలీదు.

"నోరు మూసుకుని వెళ్ళమంటున్నారే ఎందుకు వెళ్ళాలి ?" అని మొదటిసారి ప్రశ్నించుకున్నాను.

నాలో ఏదో అలజడి మొదలైంది. నేను పూర్వం మనిషినికాను అనే అనుమానం కూడా వచ్చింది నాకు.

గొంతు పిసకడం అంటే ప్రాణం తియ్యడానికి చేసే ప్రయత్నం. ఒక నిండు ప్రాణాన్ని ఏమాత్రం భయంలేకుండా అంతం చెయ్యడానికి ప్రయత్నించిన విషయాన్ని గుట్టుగా దాచాలా?ఎందుకుదాచాలి? అది చచ్చిపోలేదు కాబట్టి ఇలా అంటున్నారు. చచ్చిపోతే ఏం చేసేవారు? దాన్ని చంపే హక్కు వీళ్ళ కెవరిచ్చారు? అనుకున్నాను నేను - అప్పుడు నా మీద నాకే కోపం వచ్చింది - తమాయించుకుని వంటగదిలోకి వెళ్ళేను- మావారు ఆఫీసుకి వెళ్ళిపోయేరు- వంట పూర్తి చేసుకుని గుమ్మంలో కూర్చుని పత్రిక చూస్తున్నాను. కమల వచ్చి నా ప్రక్కన కూర్చుంది.

"తీసిన తలుపులోనుంచే దొంగ వచ్చి నా గొంతు పిసకబోయాడని కామా నాన్న చెబుతున్నారు సుధారాణితో ?" అన్నది.

అవునన్నట్లు తల వూపేను.

"అంతా అబద్ధం. ఆ దొంగ ఎవరో కాదు. మీ అల్లుడే. పిరికిపంద ! అరిచే సరికి పారిపోయేడు !" కమల మొహం క్రోధంతో ఎర్రబడింది. పళ్ళు పటపట లాడించింది. మనిషి వణికిపోతోంది- చెమటలు పోస్తున్నాయి. నెమ్మదిగా మంచం మీదికి చేర్చి ఫ్యాన్ వేసి. వేడికాఫీ త్రాగించి. డాక్టర్ చెప్పిన విధంగా నిద్ర మాత్ర మింగించి పడుకోబెట్టేను - నాకు అర్థం అయింది. అప్పుడు జరిగిన సంఘటన కమలకి గుర్తు వచ్చినప్పుడల్లా తట్టుకోలేక పోతూంది. అంటే ఆ సంఘటన ఎంత జుగుప్సాకరమైనదో అర్థం చేసుకోవాలి.

అసలు వాళ్ళిద్దరికీ ఘర్షణ ఎందుకు జరిగి వుంటుంది? అని ఆలోచిస్తూ వుండిపోయేను మూడు గంటలకి కమల లేచింది. శ్యామల తెచ్చిన వారపత్రిక చదువుతూ- కబుర్లు చెప్పుకుంటూ ఇద్దరూ భోజనం


డా॥ పి వి కె రావ్. B.A.. సెక్స్‌స్పెషలిస్ట్ ...ద్యవిద్వాన్-వైద్యాచార్య



హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్న...ం, శీఘ్ర స్ఖలనము- ...నష్టము, సుఖ రోగము ... మానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా ... గలదు.

రావ్స్ క్లినిక్,
టి. బి. రోడ్ తెనాలి. ఫోన్ : 700.

SUVARNA

ఆర్యవైశ్య వధువు కావలెను

సెంట్రల్ గవర్నమెంటు ఆఫీసులో (గుంటూరు) ఉద్యోగము చేయుచున్న ఆర్యవైశ్య యువకునకు (గ్రాడ్యుయేట్ వయసు 35, జీతము 600/- ద్వితీయము. ఒక పిల్లవాడు)25 సం॥లు పైన వయస్సు 5'-2" పైన ఎత్తుకుండి ఎరుపురంగుగల ఫెయిర్‌గా వున్న ఆర్యవైశ్య వధువు కావలెను మంచి వ్యాపారస్తులకుటుంబము నుండి ఐతే మంచిది. లేక ఆస్తి వున్న వితంతువు ఐననూ ఆలోచించబడును. ఈ ప్రకటన కేవలము మంచి సెలక్షను కొరకే పూర్తి వివరములతో సంప్రదించండి.

సువర్ణాఏజన్సీస్, విజయవాడ-3

Suvarna

చేశారు. శ్యామల స్కూలికి వెళ్ళిపోయాక కమల మళ్ళీ నేను పడుకున్న మంచం దగ్గరకు వచ్చి, నా పక్కలో కూర్చుంది.

"పడుకో కమలా" అన్నాను నేను.

అవునూ అప్పుడనగా వెళ్ళిన అల్లుడు మళ్ళీ రాలేదేం! తప్పు చెయ్యని వాడికి భయం ఎందుకు? అని నా ఆలోచన.

ఆ రోజు సాయంత్రం మావారికి కాఫీ యిస్తూ చెప్పేను. "అమ్మాయిని కాపురానికి పంపేమాట ఇప్పట్లో ప్రస్తావించకండి. ఆ సంగతి ఎత్తితే దానికి ఫిట్స్ వస్తుంది. దాన్ని కోలుకోనివ్వండి." అని "ఎలాగో అఘోరించు" అన్నారు.

కమల కోలుకుంటోంది. పిల్లలతో ఆడుకోడం, ఏదైనా చదువుకోవడం, చిన్న చిన్న పన్లు చెయ్యడం మొదలుపెట్టింది. అది మళ్ళీ భూమిమీద పాదం మోపినందుకు- పునర్జన్మ ఎత్తినందుకు- వెంకటేశ్వరస్వామి కోవెల్లో సహస్రనామం చేయించి, దారిలో ఆంజనేయస్వామిని దర్శించి, తిరిగి వస్తూ మా వీధి చివరవున్న రామనామ సంకీర్తన వాళ్ళు కట్టించిన స్థంభానికి ప్రదక్షిణాలు చేసి, ఇంట్లో అడుగు పెట్టేసరికి మా అబ్బాయి ఓ ఉత్తరం తెచ్చిచ్చేడు.

"పెళ్ళయి ఇంత కాలం అయినా అమ్మాయిని కాపురానికి పంపకపోవడం మాకేం బాగాలేదు మీ అమ్మాయి యింత మొండిదనీ, అఘాయిత్యం మనిషనీ మాకు తెలీదు. ఈ ఉత్తరం అందిన పదిరోజులలోగా పిల్లని తీసుకువచ్చి దింపకపోతే— మా వాడికి మరో పెళ్ళి చేయడం ఖాయం. ఏ కోర్టుకి వెళ్ళినా, జుత్తు పీక్కున్నా ఏం లాభంలేదు సంబంధం సిద్ధంగా వుంది. ఏ సంగతీ వ్రాయగలరు. ఓమారు వివాహం అయి భర్త వదిలేసిన ఆడపిల్ల భవిష్యత్తు గురించి దిగులులేని మీ గుండె ధైర్యానికి మాకు ఆశ్చర్యంగా వుంది."

ఎంత తెలివి ముసలాయనికి! అనుకున్నాను ఉత్తరం జాగ్రత్తగా దాచిపెట్టి, కమల దగ్గరకు వెళ్ళి మృదువుగా అడిగేను. "అసలు జరిగిం దేమిటో ఆవేశ పడకుండా చెప్పు" అని. "ఆస్తీ, అంతస్తూ, అందం చందం, సంప్రదాయం, చూస్తారు గానీ అబ్బాయి చిత్తవృత్తి ఎలాంటిదో నిదానంమీద ఆలోచించరు మనవాళ్ళు. అతని మనస్తత్వం, అతని ఆవేశం, అతని కోపం, ఇవన్నీ అర్థం ఎలా అవుతాయి. ఈ దేశంలో ఆడపిల్ల వైవాహిక జీవితం ఓ లాటరీ. అంతేనమ్మా నీకు చెప్పడానికి నాకు సిగ్గేంలేదు కాని, నువ్వు విని బాధ పడతావు" అంది కమల.

కమల చెప్పింది నిజమే. అబ్బాయి ఆస్తి అబ్బాయికి చదువు మార్కులు, అందం అవి విచారించి కనుక్కోగలం గానీ, అబ్బాయి, అమ్మాయితో ఎలా ప్రవర్తిస్తాడు? అనేది ఎలా నిర్ణయించగలం! కమల మోకాళ్ళల్లో తల దూర్చుకుని చెప్పడం మొదలు పెట్టింది.

"అప్పుడు పెళ్ళి జరిగిన క్రొత్తలో వారం రోజులున్నానా! అప్పుడేం జరిగింది! ఆ ముసలాయన నన్ను కాళ్ళు పట్టమనేవాడు. నేను సందేహిస్తుంటే ఈయన ఫరవాలేదు మీ నాన్న లాంటివాడేకదా అనేవారు- ఎంత సేపు పట్టినా చాలేదనేవాడు. ఆయనెప్పుడూ నన్ను తినేసేటట్టుచూస్తూంటాడు- అరవై ఏళ్ళొచ్చినా యావపోలేదు"

"ఛీ: ఛీ!" అన్నాను.

"ఇంకా చెబుతా విను! రాత్రి పూట మా గది ప్రక్కనే మంచం వేసుకుని పడుకుని, గంట గంటకి తలుపు తట్టి లోపలికి వచ్చి వెళ్ళేవాడు. ఓనాడు మా అత్తగారి నగలన్నీ ఇచ్చి పెట్టుకొని చూపించమన్నాడు. పెట్టుకున్నాను. నా చెయ్యిపట్టుకుని ఒకటే ఏడుపు, నేను అచ్చు ఆవిడలా వున్నానట. నాకు చిరాకెత్తిపోయింది. బావి దగ్గర స్నానానికి కూర్చుంటాడు. సబ్బు తీసుకురా, తువ్వాలు తీసుకురా అని పదేపదే పిలుస్తుంటాడు. ఆయన అలా ఇంక మీ అల్లుడి సంగతి." నేను కమల కళ్ళల్లోకి భయంగా చూసేను. తను చెబుతోంది.

"అతను సోమరి. పెంపుడు తండ్రి ఆస్తికోసం ఆశపడి వచ్చేడు పోని సోమరి


నడుము నొప్పా?





బాధ నివారణ కొసం
అయొడెక్స్
రుద్దటం అవసరం

ఇతర ఆయింట్‌మెంట్స్ మీకు బాధనుంచి ఉపశాంతిని యివ్వవచ్చు. అయొడెక్స్ ఉపశాంతిని యిస్తూ, బాధను నివారిస్తుంది. దీనిలో అయొడిన్ ఉంది గనక.

కండరాల నొప్పులకూ, కీళ్ళ నొప్పులకూ ఒకే ఒక ఆయింట్‌మెంట్-అయొడెక్స్.




అయొడెక్స్-మిమ్మల్ని మళ్ళీ చురుకుగా పనిచేసేలా చేస్తుంది.

లింటాస్-IODEX.1-75 TL

తనం నాకేం ఇబ్బంది లేదు సోమరితనం పెద్దతనం కాదు కదా? పగలంతా [illegible] గో గడుపుకుపోతాం రాత్రి అవుతోందంటే భయం. చీకటి పడుతున్నకొద్దీ చావు దగ్గర పడుతున్నట్టే అమ్మా అతను మనిషికాదు రాక్షసుడు. అతని ప్రవర్తనలో ఏమాత్రం నాజూకు, ప్రేమ లేవు. పిల్లికి ఉందే అతనికి ఆడవాళ్ళు అలవా బుంచిలావుంది. వాళ్ళతో మాట్లాడినట్టే. వాళ్ళతో ప్రవర్తించినట్టే నాతో ప్రవర్తిస్తాడు. ఇంకేం చెప్పలేనమ్మా. ఆ రాక్షసకామం భరించడం నావల్ల కాదు. ఆ రోజు నేనందుకే అతనిపైన తిరగబడి ఆతని భుజం గట్టిగా కొరికాను. కోపంతో రెచ్చిపోయి నా మెడ గట్టిగా పట్టుకుని నొక్కేడు భయంతో అరిచాను. పారిపోయి ఎక్కడెక్కడో తిరిగి వచ్చేడు."

పత్రికలో ఇలాంటివి అప్పుడప్పుడూ చదివేను. విదేశాల్లో అయితే ఇలాంటి చిన్న విడాకులకోర్టుకి వెళ్ళడానికిసందేహించరు. ఈ పుణ్యభూమిలో ఆ మాట పైకనకూడదు. ఆ సంగతిని గురించి చర్చించకూడదు. తల్లి దగ్గరే చెప్పుకోడానికి సందేహించి తనలో తాను కుమిలిపోయిన కమల. తండ్రికి ఎలా చెప్పగలదు! ఆయనకీ విషయం ఎలా చెప్పడం.

"నాకు విడాకులు వద్దు - నేను కోర్టుకు రాను-నా బ్రతుకు నేను బ్రతుకుతాను - అతన్ని మళ్ళీ ఎన్ని పెళ్ళిళ్ళయినా సరే చేసుకోమను - నాకేం అభ్యంతరం లేదు. నేను కలుగజేసుకోను - నాకింకా బ్రతకాలని వుందమ్మా. నేను వెళ్ళను. అక్కడికి వెడితే నేను చచ్చిపోవడం ఖాయం-"

అని గబగబచెప్పి వెళ్ళిపోయింది కమల.

నేను చదువుకున్నదాన్ని కాను మన స్త్రీతత్వ శాస్త్రం గురించి నాకేమీ తెలీదు.

ఉచితం ఉచితం ఉచితం

## తెల్ల మచ్చలు

మా చికిత్సవల్ల తెల్లమచ్చలు గల వారికి పూర్తిగా నయం అవడం ద్వారా మా వైద్యం మంచి కీర్తిని పొందింది. ప్రచారం నిమిత్తం ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా ఇవ్వబడును మొదటి కోర్సుతో నే మచ్చల రంగు మారడం ఆరంభమవుతుంది. జబ్బు వివరాలు వ్రాయండి

GAUTAM CHIKITSALAYA
(S-DD)
P. O. KATRI [illegible] AYA

కానీ కమలబాధ నాకు క్షణంగా అర్థం అయింది. ఇన్నాళ్ళూ సంప్రదాయాలనీ, ఆచారాలనీ చూస్తూ వచ్చినా. అంతేనా జీవితాన్ని నేను అర్థం చేసుకోగలిగేను. మనిషికి అన్నీ కావాలి. పైకి చెప్పడం తప్పుగా కప్పిపుచ్చుకున్నప్పటికీ. అందరికీ అన్నీ కావాలి భార్యకి ఎంట్లో బాగుండకపోయినా నీరసంగా వున్నా. ఆ కోర్కె లేకపోయినా. అతను రమ్మన్నప్పుడు వెళ్ళాలి. వెళ్ళనంటే అతను వొప్పుకోడు ఇది మగవాడిలోకం. మగవాడి ప్రపంచం. కోర్కెతో బరువెక్కిన మనస్సుతో — తియ్యని ఊహలతో పొందవలసిన అనుభవం - యాంత్రికంగా. భయంగా పొందవలసి రావడం - పొందడం దురదృష్టం. బహుశా ఈ దేశంలో నూటికి యాభై మంది దాంపత్య జీవితంలో ఈ అనుభవం యాంత్రికంగానే వుంటుందంటే అబద్ధం కాదు - జీవితానికి పరిపూర్ణత- శరీరానికి ఆరోగ్యం. ప్రసాదించవలసి వున్న ఈ అనుభవం భయంకరంగా. పీడకలలాగ వుండడం. ఆత హత్యకి దారితీసిన పరిస్థితు లెన్నో నేను విన్నాను. చదివాను.

అటు పుట్టింటి ఆదరణ. ఆర్థిక స్వాతంత్ర్యంలేని ఆడపిల్లలు, భర్త గడప దాటి బ్రతికే ధైర్యంలేని వాళ్ళు చచ్చిపోక ఏం చేస్తారు? చూస్తూ చూస్తూ కమలని బలి చెయ్యడం నావల్లకాదు. నా శరీరంలో ఓపిక వున్నంతవరకూ దానికోసం పోరాడడానికే నేను నిర్ణయంచేసుకున్నాను.

ఇన్నాళ్ళూ నాలో లేని తెగింపూ, సాహసం యిప్పుడు నాకు కలుగుతున్నాయి మనిషి ప్రాణంతీసే సంప్రదాయాలు, నీతి రీతులంటె మొదటిసారిగా నాకు అసహ్యం కలిగింది.

ఈ ఇంటికోసం ఈ సంసారం కోసం ఈ పిల్లల బాగోగులకోసం, నా సర్వ శక్తులూ ధారపోసేను. నాకు స్వంతంగా ఖర్చులు లేవు. హాబీలులేవు అలవాట్లు లేవు. వాళ్ళ కిష్టమైనవే వండేను వాళ్ళ సౌకర్యాలే [illegible]సేను. అటువంటి నాకు మాట్లాడే హక్కే లేదా? ఎందుకు లేదో చూస్తాను. అనుకున్నాను.

"తప్పులు చెయ్యడం మానవసహజం. క్షమించగలగడం మానవత్వం - కుర్రవాడు తొందరపడ్డాడు. చిన్న తొందరపాటుకి వాళ్ళిద్దర్నీ విడదీయడం బాగా లేదు. అతనీపాటికి పశ్చాత్తాపపడుతూ వుంటాడు- నేను వెళ్ళి పరిస్థితేమిటో చూసి వస్తాను-"అని బయల్దేరారు ఓ రోజు [illegible] వారు

అసలు మధ్యతరగతి జీవితం భయాల తోరణం. ఇవ్వాళ్టి గురించి కాదు. రేపటి గురించే ఆలోచన ఎక్కువ. రేపటి గురించిన విపరీతమైన జాగ్రత్తలో ఇవ్వాళ చేయవలసిన పనిని, పొందవలసిన ఆనందాన్ని పోగొట్టుకోగలవాడు మధ్యతరగతి ప్రాణి మాత్రమేనని నాకు అనిపించింది.

కమలని రవికుమార్ వదిలి వెడితే, దాన్ని ఇంట్లో పెట్టుకుంటే, ఇలా ఆయన ఆలోచిస్తారు ఇరుగుకీ, పొరుగుకీ, స్నేహితులకీ, చుట్టాలకీ అందరికీ భయపడ్డం మీ నైజం అయిపోయింది. సాయంత్రానికి తిరిగొచ్చేరు ఆయన మొహం ఎర్రగావుంది. అవునుమరి పరాభవం అయి వుంటుంది. అసలు వెళ్ళడం ఎందుకు?

"గొంతు పిసికింది మువ్మాటికీ దొంగేనని బుకాయిస్తున్నాడు. పైగా ఇన్నాళ్ళూ అమ్మాయిని పంపక ఇప్పుడెందుకొచ్చినట్లు అని నిర్లక్ష్యంగా అడుగుతున్నాడు ముసలాయన." అన్నారు తల వంచుకుని.

"పోనిద్దురూ. ఆ రాక్షసుల మధ్యకి పంపేకన్నా దానికింకా పెళ్ళి కాలేదని అనుకుందాం-" అని ఆయన్ని ఓదార్చబోయేను.

"నువ్వూ నేనూ అనుకుంటే సరిపోయిందా? లోకం లేదూ! రేపు శ్యామల పెళ్ళి ఎలా అవుతుంది?"

"బాగా అవుతుంది- దానికేం అవకరం వుంది! నా పిల్లలు బంగారు తల్లులు"

'కనపడుతూనే వున్నయ్ అదృష్టాలు'

"వాళ్ళ అదృష్టాలకేమండీ, అందం తక్కువా? తెలివి తక్కువా? బ్రతికే హక్కు భగవంతుడు అందరికీయిచ్చేడు. మూర్ఖపు మొగుడిచేతిలో చచ్చిపొమ్మని రాయలేదు. మీరేం బాధ పడకండి. వాళ్ళని మళ్ళీ పెళ్ళి చేసుకొమ్మనండి. గంగలో దూకమనండి - ఏదో పొరపాటైయింది ఇక్కడికి. ఇంక మన పిల్లని దక్కించుకుందాం" మా వారి ప్రక్కన కూచ్చుని ఇంత చనువుగా మాట్లాడ్డం మా పిల్లలెవరూ చూసి వుండరు. అంతేకాదు. ఆయన మాటలకి జవాబు చెప్పగలగడం నాకే వింతగా వుంది.

"నీకేమే. నువ్వలాగే చెబుతావు!" అని విసురుగా స్నానం చెయ్యడానికి వెళ్ళేరు. ఆయన ఆ విసురులో నేను చెప్పినదానికి ఆమోదం వుందని గ్రహించిన కమల నన్ను కౌగలించుకుంది

దాని కళ్ళల్లో మాఘ సూర్యకాంతి ●